# MULUGU DISTRICT RICE MILLER'S ASSOCIATION

Dist : MULUGU - 506 343. Regd.No:183/2021

MDRMA

President
Sateesh Kumar Katragadda
Cell : 9490456190

General Secretary
Gopu Vasudeva Reddy
Cell : 9346623113

Treasurer
Are Vijender
Cell : 9963224024


JAI MEHER BABA

Ref. Date : 19-01-2022

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ కార్యదర్శి గారికి సమర్పించి వ్రాయునది

TSERC HYDERABAD
INWARD
24 JAN 2022
No. Sign

ఆర్యా!

విషయం:- 2022-2023 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ ఛార్జీలు నిర్ణయించే విషయమై మాకు న్యాయం చేయుట గురించి.

నేను మనవి చేయునది ఏమనగా! మా రైస్ ఇండస్ట్రీ అంతా కూడ దాదాపుగా 90% మేరకు మిల్లులు కస్టమ్ మిల్లింగ్ ధాన్యమును ప్రోసెసింగ్ చేయుచున్నవి, ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల నుండి FCI వారు మా వద్ద నుండి ఎక్స్ పోర్ట్ రకం బియ్యం తీసుకుంటున్నారు. అట్టి క్రమంలో తక్కువలో తక్కువగా 80 HP ని పాలిషింగ్ యూనిట్ లోనే వాడవలసి వస్తుంది. మొత్తంగా చూసుకుంటే 100 HPదాటి పోతున్నది,100 HP దాటిన మిల్లులు అన్నింటికీ కూడ NPDCL వారు HT సర్వీస్ గా నమోదు చేసి నెలకు కనీస బిల్లు 50,000/- రూపాయలు వేయుచున్నారు.

ఈ పరిస్థితుల్లో మేము అభ్యర్థించేది ఏమిటంటే ఒక సంవత్సరం కాలానికి గాను కస్టమ్ మిల్లింగ్ 3నెలల కాలం మాత్రమే నడుస్తుంది, మిగిలిన 9 నెలలు నెలకి 50,000/- రూపాయల చొప్పున 4,50,000/-రూపాయలు చెల్లించి తీవ్రంగా నష్టపోవలసి వస్తుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో, కొత్త యంత్రాలను అమర్చి నాణ్యత గల బియ్యాన్ని CSC వారికి గాని, FCI వారికిగాని అందజేస్తున్నాము,ఈ సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రస్తుతం FRK కేర్నల్స్ బ్లేడింగ్ చేయుటకుగాను అదనంగా కొత్త యంత్రాలను వాడవలసి వస్తుంది. కావున LTకేటగిరి III 100HPని 150HPకి పెంచవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

బాయిల్డ్ ఇండస్ట్రీ చాలా గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటుంది, ఎందుచేత అనగా మా జిల్లాలో దాదాపుగా ఉన్న బాయిల్డ్ ఇండస్ట్రీ అంతా కూడ గడచిన 2సంవత్సరాల లోనే నిర్మాణం చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం FCI వారు ఈ వానాకాలం సీజన్(2021-22) నుంచి బాయిల్డ్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోము మావద్ద 4సంవత్సరాలకు సరిపడ నిల్వలు ఉన్నవి అందుచేత బాయిల్డ్

బియ్యం మాకు అవసరం లేదని తేల్చి చెప్పినారు. ప్రస్తుతం మా జిల్లాలో అభివృద్ధి చెందిన ఇండస్ట్రీ అంతా కూడ FCI మీద ఆధారపడి నిర్మించుకున్నది, ఈ పరిస్థితుల్లో తమరిని కోరుచున్నది HT-1(A) ఐచ్చికం ప్రస్తుతం 150 KVAగా ఉన్నది దానిని 200 KVA గా మార్చగలరని అభ్యర్థిస్తున్నాము.

పై రెండు విజ్ఞప్తులకు తమరు అంగీకరిస్తే ఇండస్ట్రీ కొంతకాలం మనుగడ సాగించగలదు, లేనిపక్షంలో కనీస విద్యుత్ చార్జీలు కట్టలేక ఇటు బాయిల్డ్ ఇండస్ట్రీ గాని అటు 100HP దాటిన రా రైస్ ఇండస్ట్రీ గాని మూతపడే ప్రమాదం ఉన్నది. 21 ఫిబ్రవరి 2022 న జరిగే వినియోగదారుల మీటింగ్ లో మా జిల్లా తరుపున మాకు మాట్లాడే అవకాశం ఇప్పించగలరు.

కావున తమరు పై రెండు విషయాలను దయతో పరిశీలించి, మాకు న్యాయం చేయగలరని మనవి చేస్తున్నాము.

ధన్యవాదములతో......

Copy to
CGM IPC/RAC Warangal

ఇట్లు

మీ విధేయుడు

Mulugu District Rice Miller's Association

[signature] 19/2/2022

President

సతీష్ కుమార్ కాట్రగడ్డ